**మార్చ్ 06, 2018**

**బ్రహ్మావర్త్ కమర్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, కాన్పూర్, ఉత్తర్ ప్రదేశ్ పై విధించిన ఆల్ ఇంక్లూజివ్ నిర్దేశాల (డైరెక్షన్స్) పొడిగింపు**

బ్రహ్మావర్త్ కమర్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ పై విధించిన నిర్దేశాలను మరో 4 నెలల పాటు అంటే మార్చ్ 07, 2018 నుండి జులై 06, 2018 వరకు, సమీక్షకు లోబడి పొడిగించడమైనది. జూన్ 30, 2015 నాటి నిర్దేశాల ద్వారా, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని సెక్షన్ 35A (సహకార సొసైటీలకు వర్తించేది) క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని, జులై 07, 2015 నుండి బ్రహ్మావర్త్ కమర్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, నిర్దేశాల క్రింద ఉంచబడింది.

పైన విధించిన నిర్దేశం, కాలానుసారంగా సెప్టెంబర్ 23, 2015, డిసెంబర్ 30, 2015, మార్చ్ 28, 2016, జూన్ 30, 2016, డిసెంబర్ 30, 2016, జూన్ 29, 2017 మరియు నవంబర్ 01, 2017 నాటి ఆర్.బి.ఐ ఆదేశాల ద్వారా పొడిగించడమైనది. చివరగా ఇచ్చిన ఆదేశం ద్వారా నిర్దేశాలు మార్చ్ 06, 2018 వరకు పొడిగించడమైనది. అట్టి నిర్దేశాలు మరో 4 నెలల పాటు అంటే మార్చ్ 07, 2018 నుండి జులై 06, 2018 వరకు మార్చ్ 01, 2018 న జారీ చేసిన ఆదేశం ద్వారా, సమీక్ష కు లోబడి పొడిగింపబడినవి. మార్చ్ 01, 2018 న జారీ చేసిన పొడిగింపబడిన నిర్దేశం యొక్క నకలు, బ్యాంకు యొక్క ప్రాంగణంలో, ప్రజా వీక్షణార్థం ప్రదర్శించబడినది.

జారీ చేయబడిన పై నిర్దేశాలను, బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితిలో మెరుగుదలను లేదా క్షీణతకు కొలమానంగా తీసుకోకూడదు. పరిస్థితుల మీద ఆధారపడి, రిజర్వ్ బ్యాంక్ ఈ నిర్దేశాల మార్పులను పరిశీలిస్తుంది.

**అజిత్ ప్రసాద్**

అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2017-2018/2361**